

మంగళవారం 29, నవంబర్ 2005

# సోరియాసిస్‌కు ఆయుర్వేద చికిత్స

లింగభేదం, వయోభేదం లేకుండా అందరిని పట్టిపీడించే సమస్యల్లో సోరియాసిస్ ఒకటి. ప్రపంచవ్యాప్తంగా సుమారు మూడు కోట్ల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారని ఒక నివేదిక చెబుతుంది. ఈ వ్యాధికి ఇప్పటి వరకూ వున్న చికిత్సా పద్ధతుల వల్ల సంతృప్తికరమైన ఫలితాలు రావడం లేదనేది కొందరి వాదన. ఆయుర్వేదంలో ఈ వ్యాధికి మంచి చికిత్స జరగడమే కాకుండా ఫలితాలు కూడా బాగా వుండడంతో ఆయుర్వేదం వైపు మొగ్గు చూపుతున్నారు.

సోరియాసిస్ ఒక చర్మ వ్యాధి. దీర్ఘకాలం రోగిని పట్టి పీడించడం దీని ముఖ్యలక్షణం. శరీరం మీద ఎక్కడైనా చిన్నగా ప్రారంభం అయి అంతటా వ్యాపిస్తుంది. శరీరంలో చర్మకణాలు అధికంగా ఉత్పత్తి జరగడం వలన చర్మంపై ఉబ్బెత్తుగా మంట, దురద, తెల్లటి పొట్టుతో కూడిన దద్దుర్లు శరీరం అంతా ఏర్పడుతాయి.చేప పొలుసులాగా పొట్టు రాలడం ఈవ్యాధి ముఖ్యలక్షణం.

### వ్యాధిరావడానికి ప్రధాన కారణాలు

చేపలు, పాలు కలిపి తీసుకోవడం, వేడి కాఫీ, టీ తాగిన వెంటనే చల్లటి నీరు తాగడం, వేళకాని వేళలో భోజనం చేయడం లాంటి వలనే కాకుండా కొన్ని ప్రత్యేక లక్షణాల వలన కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశాలు వున్నాయి. అంటే దెబ్బలు తగిలినప్పుడు ఎక్కువ మోతాదులో మందులు తీసుకోవడం, మానసిక ఒత్తిడి కారణంగా రోగ నిరోధక శక్తి దెబ్బతిని ఈ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

### వ్యాధి లక్షణాలు

ఎక్కువగా చెమటలు పట్టడం, లేదా అసలు చెమటలు పట్టకపోవడం, వ్యాధి సోకిన ప్రాంతంలో విపరీతమైన దురదతో చర్మం గరుకుగా మారుతుంది. అరిచేతులు, అరికాళ్లలో ఈ వ్యాధి ఎక్కువగా కనపడుతుంది. వ్యాధి సోకిన ప్రాంతం గరుకుగా కొంచెం మందంగా తయారవుతుంది. ఇది క్రమేపీ శరీరం అంతా వ్యాపిస్తుంది.

### చికిత్స

దీనికి శాశ్వత చికిత్స ఆయుర్వేదంలో లభిస్తుంది. ఈ వ్యాధికి గురైనవారు శరీరం పైన ఆయింట్‌మెంట్ పూసుకోవడం, లోపలికి స్టెరాయిడ్స్ ప్రయోగించడం, అల్ట్రా వయోలెట్ ట్రీట్‌మెంట్, కీమోథెరపీ లాంటి పద్ధతులు ద్వారా చికిత్స చేయించుకొంటారు. ఇదంతా అల్లోపతి చికిత్సలో భాగం. ఇవి అంత సంతృప్తికరమైన ఫలితాలు ఇవ్వడం లేదు. ఆయుర్వేదంలో దీనికి సంతృప్తికరమైన ఫలితాలు ఇచ్చే చికిత్స లభ్యమవుతోంది. అయితే వ్యాధి ముదిరినప్పుడు చికిత్సా సమయం మూడు నుంచి ఆరునెలలు పడుతుంది.

### వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు

చేతులు, కాలి గోళ్లు, శరీరాన్ని శుభ్రంగా వుంచుకోవడం. మంచి ఆహారపు అలవాట్లను పాటించడం, పాలు, నూనె, డ్రైఫ్రూట్స్ లాంటి వాటికి దూరంగా వుండాలి. ఎక్కువగా తినడం, అసలు తినకపోవడం లాంటి అలవాట్లకు చెక్ చెప్పాలి. కేరళ ఆయుర్వేదిక్ సెంటర్‌లో సోరియాసిస్ వ్యాధికి మంచి చికిత్స లభిస్తుంది. దీనికి సంబంధించిన వివరాలకు 9246166636లో సంప్రదించవచ్చు.